విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన



యండగండిలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

ఉండి: మండలంలోని యండగండిలో రూ.4.60 కోట్లతో 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు శనివారం శంకుస్థాపన చేశారు. మండల పర్యటన భాగంగా నిర్వహించిన ఈ శంకుస్థాపన కార్యక్రమంలో పాటు పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. గడపగడపకు మన ప్రభుత్వం నిధులు రూ.20 లక్షలు, జెడ్పీ నిధులు రూ.10 లక్షలు, మండల పరిషత్ నిధులు రూ.8 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, గ్రావెల్ రోడ్లను పీవీఎల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అభి వృద్ధికి కొదువలేదని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధి జగన్‌మోహన్‌రెడ్డి ద్వారానే సాధ్యమైందన్నారు. ఆక్వారైతులతో పాటు గ్రామీణ ప్రజలకు విద్యుత్ ఇబ్బందులు రాకుండా ఉండేం దుకు గాను యండగండిలో 33 కేవీ విద్యుత్ సబ్‌స్టే షన్ నిర్మిస్తున్నామన్నారు. విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహకారంతో విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరైందని వివరించారు. ఈ సబ్‌స్టే షన్‌ను 45 రోజుల్లో పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని పేర్కొన్నారు. ఈ విద్యుత్ సబ్ స్టేషన్ యండగండి, ఉణుదుర్రు, పాందువ్వ తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలోని ఆకివీడు మండలం లో రెండు విద్యుత్ సబ్‌స్టేషన్‌లు ప్రారంభించినట్లు తెలిపారు. ఎస్సీ ఏరియాతో పాటు జగనన్న కాలనీ లకు, గ్రామ శివారు ప్రాంతాలకు రూ.38 లక్షలతో సీసీ రోడ్లు, గ్రావెల్ రోడ్లు వేశామన్నారు. కార్యక్ర మంలో సర్పంచ్ గోగులమండ చినకృష్ణమూర్తి, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీ టీసీ సభ్యురాలు రణస్తుల కనకదుర్గ మహంకాళి, వైస్ ఎంపీపీ దత్తాల సుజాతరాణి, ఉపసర్పంచ్ పెన్మత్స జగ్గరాజు, గ్రామపార్టీ అధ్యక్షుడు టమట మల గోపాలకృష్ణమూర్తి, వేగేశ్న వేణు, బొడ్డు సూరమ్మ, వరదనపు ప్రసంగి, మంతెన రామరాజు, మానుకొండ నాగరాజు, బోర్డు సభ్యులు రామావ తారం, శివకుమారి, బొబ్బనపల్లి నందియ్య, రామావతారం, జంగం మహాలక్ష్మీ, వెలగపల్లి టోనీ, తాడి భాగ్యరాజు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

కోమటిగుంటలో అన్న సమారాధన



ఆలయంలో పూజలు చేస్తున్న దృశ్యం

కాళ్ల: మండలంలోని కోమటిగుంట గ్రామంలో ఉన్న కోదండ రామాలయం వద్ద శనివారం అఖండ అన్న సమారాధన కార్యక్రమం నిర్వ హించారు. దీనిలో భాగంగా గ్రామానికి చెం దిన కేవీఎల్ సీ ఫుడ్స్ అధినేత మంతెన నాగాం జనేయులు, నాగమణి దంపతులతో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహిం చారు. ప్రతి శనివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపి అఖండ అన్న సమారాధన చేప డుతున్న కమిటీ సభ్యులు సభ్యులను ప్రము ఖులు అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు యలమంచిలి వెంకటరమణ, రామాంజనేయులు, గణపతి, గుర్రం సత్యనా రాయణ, యేసురాజు, కట్రెడ్డి శ్రీనివాసరావు, పుప్పాల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయం పరిశీలన



యండగండిలో గ్రంథాలయాన్ని పరిశీలిస్తున్న గ్రంథాలయ జిల్లా కార్యదర్శి శేఖర్‌బాబు

ఉండి: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథా లయ కార్యదర్శి ఎం.శేఖర్‌బాబు శనివారం యండగండి శాఖా గ్రంథాలయ వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా దివాకర్ల రామ్మూర్తి జ్ఞాపకార్థం ఆయన మనుమరాలు దివాకర్ల వరలక్ష్మీ గ్రంథాలయానికి అందించిన రూ.10 వేల విలువైన వాటర్ డిస్పెన్సరీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రం థాలయ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై గ్రం థాలయ అధికారి రామకృష్ణకు పలు సూచనలు, సలహాలు అందించారు.

రీసర్వేపై గ్రామ సభ

ఉండి: మండలంలోని వాండ్రం గ్రామంలో వైఎ స్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష కార్య క్రమంలో భాగంగా నిర్వహించిన రీసర్వేపై శని వారం గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి వెంకటకృష్ణ మాట్లాడుతూ రీసర్వే ద్వారా ఏవైనా ఇబ్బందులు తలెత్తితే వాటిని అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. భూయజమా నులకు ఉండాల్సిన భూమి సరిగా ఉందా లేదా అనే దానిపై రైతులు, భూ యజమానులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. కార్యక్ర మంలో ఆర్ఐ కె.కార్తీక్, పంచాయతీ కార్యదర్శి జేవీటీ నాయుడు, వీఆర్వో ఎస్.చిన్నారావు పాల్గొన్నారు.

భీమవరంలో సీపీఎం ప్రజారక్షణ భేరి



భీమవరంలో సీపీఎం ప్రజారక్షణభేరి ప్రచారయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: నిరుద్యోగాన్ని పెంచడమేగాక నిత్యావసర వస్తువుల ధరలు పెంచిన బీజేపీను ఓడించి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల్ని వ్యతిరేకించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బి.వాసుదేవరావు పిలుపునిచ్చారు. శనివారం సీపీఎం ప్రజా రక్షణ భేరి ప్రచార యాత్రను పట్టణంలోని లంకపేట, ప్రకాశం చౌక్ సెంటర్, మున్సిపల్ కాలనీ, వైఎస్సార్ కాలనీలో ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్లలో ధరలు అధికంగా పెంచడమే కాక ప్రభుత్వ రంగ సంస్థలు మూత పడి నిరుద్యోగం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, బి.కళ్యాణి, ఎం.వైకుంఠరావు, షేక్ వల్లి, బి.చైతన్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల స్పెషల్ క్యాంపులు



అడ్రస్ మార్పునకు దరఖాస్తు తీసుకుంటున్న దృశ్యం

ఆకివీడు: మండలంలోని అన్ని గ్రామాల్లో శని వారం ఎన్నికల స్పెషల్ క్యాంపులు నిర్వహిం చారు. కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ, పేరు మార్పు, చేర్పు, అడ్రస్సు మార్పు వంటి వాటితో పాటు చనిపోయిన వారి పేర్ల తొలగింపు వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ విజయలక్ష్మీ చెప్పారు. శనివారం ఒక్క రోజే ఫారం-6 కొత్త ఓటర్లు 88 మంది తమ పేర్లను నమోదు చేయించుకున్నారని, ఫారం-7 ద్వారా 60 మంది చనిపోయివారి, డబల్ ఎంట్రీ పేర్ల తొలగింపు, ఫార ం-8 ద్వారా 116 మంది పేర్లు మార్పులు, చేర్పులు, అడ్రస్సు మార్పులను చేయించుకున్నారని చెప్పారు.

జగనన్న కాలనీల్లో విద్యుత్ సరఫరా ప్రారంభం



కాళ్లలో విద్యుత్ సరఫరా ప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

కాళ్ల: జగనన్న కాలనీల్లో ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసు కుంటోందని డీసీసీబీ చైర్మన్ పీవీల్ నరసింహరాజు అన్నారు. కాళ్ళ, ఏలూరుపాడు గ్రామాల్లోని జగ నన్న కాలనీల్లో విద్యుత్ సరఫరాను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ ఇళ్లు నిర్మించే సమయంలో అవస రాలు తీర్చేందుకు వీలుగా విద్యుత్ సరఫరా సమ కూర్చామన్నారు. త్వరలోనే ప్లాట్ల వద్ద కుళాయిల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలి పారు. కార్యక్రమంలో సర్పంచ్ భూపతిరాజు జగ్గ రాజు, ఎంపీపీ పెన్మెత్స శిరీష విశ్వనాథరాజు, ఎం పీటీసీ సభ్యుడు చిన్నాపరపు రాంబాబు, ఉండి ఏఎంసీ చైర్మన్ బి.వెంకటేశ్వర్లు, ఆకివీడు ఏఎంసీ డైరెక్టర్ నిమ్మల వెంకటరత్నం, చింతగుంట వడ్డి కాసులు, మాదాసు అబ్బులు, గనిశెట్టి షణ్ముఖ తది తరులు పాల్గొన్నారు.

26న కాకినాడలో సమతా సమ్మేళనం



భీమవరంలో సమతా సమ్మేళనం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: కాకినాడలో ఈ నెల 26న గోదావరి జిల్లాల సమతా సమ్మేళనాన్ని నిర్వహిస్తు న్నట్లు ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘచాలక్ మంతెన రామచంద్రరాజు తెలిపారు. శనివారం భీమవరం లో సమ్మేళనం పోస్టర్‌ను ఆవిష్కరించిన సందర్భం గా ఆయన వివరాలను వెల్లడించారు. శ్రీ గణప తిముని సమతా సందేశానికి నూరేళ్లు పూర్తయిన సం దర్భంగా సమ్మేళనాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కాకినాడలోని గాంధీనగర్ పార్క్ వద్ద సామాజిక సమర సత్తా వేదిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేస్తామన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గరికిముక్కు సుబ్బయ్య, మట్టపర్తి మురళీ కృష్ణ, మజ్జి మహేష్, పెద్దేటి సుబ్బారావు, టి.స్వామి అయ్యప్ప, గూడూరి సాంబమూర్తి, వనమా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి తావులేకుండా జగన్ పాలన



జువ్వలపాలెంలో ప్రజలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు

కాళ్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపా లనలో అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు తెలిపారు. మండలంలోని జువ్వల పాలెం గ్రామంలో సచివాలయ పరిధిలో నాలుగో రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శని వారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంట్లో వివిధ పథకాల ద్వారా అందుతున్న సం క్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం పీవీఎల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరు జగన్ మోహన్‌రెడ్డిని మరల ముఖ్యమంత్రిగా నిలబెట్టు కున్న నాడే పూర్తిగా సంక్షేమ పథకాలు అందు తాయని అన్నారు. కార్యక్రమంలో మండల వ్యవ సాయ సలహా మండలి చైర్మన్ రుద్దరాజు రామకృష్ణ రాజు, వైఎస్సార్ సీపీ యూత్ మండల అధ్యక్షుడు కటారి లక్ష్మీపతి రాజు, ముదిండి సురేష్ రాజు, సర్పం చ్ మీసాల రమణ, ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరా జు, ఎంపీటీసీ సభ్యుడు మీసాల శ్రీనివాస్, మండల కో ఆప్షన్ సభ్యులు గుర్రం బెనాహర్ బోధనపు కన్నయ్య, ఆకివీడు ఏఎంసి వైస్ చైర్మన్ గంట ఆనం దరావు, దుర్గారావు, సందీప్, ఎడ్ల శ్రీనివాస్, దొడ్డి శ్యామ్ సుందరి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అభినందనీయం



మంత్రి కారుమూరికి కృతజ్ఞతలు తెలుపుతున్న జర్నలిస్టులు

సాక్షి, భీమవరం: గుర్తింపు పొందిన జర్నలిస్టులం దరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం అభినందనీ యమని మంత్రి కారుమూరి అన్నారు. శనివారం ఆక్వా ఎక్స్‌పో కార్యక్రమం వద్ద విలేకరులకు మం త్రి కారుమూరి జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కారుమూరి మాట్లాడుతూ గతం లో ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా ప్రతి ఒక్కరికీ మూడు సెంట్లు చొప్పున స్థలాలు ఇవ్వడమేగాక 60 శాతం ప్రభుత్వం 40 శాతం లబ్దిదారుల వాటాతో ఇళ్లు నిర్మించే విధంగా సీఎం జగన్ నిర్ణయం తీసుకు న్నారని తెలిపారు. ఎన్నికల అనంతరం మళ్లీ అధి కారం చేపట్టేది వైఎస్సార్ సీపీనేనని, అప్పుడు మరిన్ని సంక్షేమ, అభివృద్ధి పనులు చేపడతామని మంత్రి నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

ఆకివీడులో శాంతి భద్రతలను పరిరక్షించాలి



రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న అఖిలపక్ష సభ్యులు

ఆకివీడు: పట్టణంలో శాంతి భద్రతలను పరిరక్షిం చాలని అఖిల పక్షం విజ్ఞప్తి చేసింది. స్థానిక ఫెర్టిలై జర్స్ భవనంలో శనివారం అఖిలపక్ష సమావేశం సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశం లో వైఎస్సార్ సీపీ, టీడీపీ, జనసేన, సీపీఎం, సీఐ టీయూ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో తగినంత సిబ్బందిని నియమించి శాంతి భద్రతలను పరిరక్షిం చాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కమిటీ అధ్యక్షుడు కె.తవిటినాయుడు, సీపీ ఎం జిల్లా కార్యవర్గ కార్యదర్శి జేఎన్‌వీ గోపాలన్, తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ జగ్గురోతు విజయ్ కుమార్, వైఎస్సార్ సీపీ పట్టణ కమిటీ అధ్యక్షుడు గుండా సుందరరామనాయుడు, అంబటి రమేష్, ఎస్కే.హుస్సేన్, మోరా శ్రీనివాసరెడ్డి, ఎండీ.జక్కీ, కుంచాడ బాబ్జీ, కుంకట్ల దానయ్య పాల్గొన్నారు.

తుందుర్రులో ఉచిత ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్ల పంపిణీ



తుందుర్రులో లబ్ధిదారులకు ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్ కిట్లు అందిస్తున్న దృశ్యం

భీమవరం అర్బన్: మండలంలోని తుందుర్రు గ్రామంలో శనివారం వీరవాసరంలోని భారత్ గ్యాస్ కంపెనీ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకంలో భాగంగా అర్హులైన 25 మంది లబ్ధిదారులకు ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్లు సర్పంచ్ ఆరేటి వెంకట సత్య వీరాస్వామి నాయుడు చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కట్టెల పొయ్యలపై వంటలు చేస్తూ మహిళలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవడమే కాకుండా కళ్లకు సం బంధించిన వ్యాధులతో బాధపడుతున్నారన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గ్యాస్ కనెక్షన్ లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రజలకు ఏ సమస్య వచ్చిన అందుబాటులో ఉంటూ సమ స్యలను సత్వరమే పరిష్కరిస్తున్నారన్నారు. గతం లో గ్రామానికి ఆర్టీసీ బస్సులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్తే వెంటనే పరిష్కరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మద్దా పోలురాజు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు జడ్డు తాతాలు, కోయ బుజ్జి బాబు తదితరులు పాల్గొన్నారు.

మహిళల పొదుపు అభివృద్ధికి మలుపు



సమావేశంలో మాట్లాడుతున్న త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళి

ఆకివీడు: మహిళల పొదుపుతో డ్వాక్రా సంఘాలు ఆర్థిక పరిపుష్టితో ముందుకు వెళ్లతాయని ఆకివీడు రూరల్ బ్యాంక్ త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ చెప్పారు. పట్టణ మెప్మా ఆధ్వర్యంలో అమృతరావు కాలనీ, క్రాంతి-2, ఉల్వర్లన్ పేట, ఎస్ఎల్ఎఫ్ సమాక్యల సర్వ సభ్య సమావేశం ఆయా ప్రాంతాల్లో శనివారం నిర్వహించారు. కార్య క్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మురళీ మాట్లా డుతూ డ్వాక్రా సంఘాలు మరింతగా ఆర్థికాభివృద్ధి సాధిస్తే ఆయా కుటుంబాలు ఆర్థిక ప్రగతితో ముం దుకు వెళ్లతాయన్నారు. పొదుపు పాటించి తోటి సభ్యులకు ఆసరాగా నిలబడాలన్నారు. చైర్‌పర్సన్ జామి హైమావతి మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఉపయోగపడుతుం దని చెప్పారు. ఆసరా, సున్నా వడ్డీలతో పాటు పెద్ద మొత్తంలో రుణ సదుపాయం కల్పిస్తున్నారని చెప్పారు. వాటిని సద్వినియోగం చేసుకోవాల న్నారు. మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతి మాట్లా డుతూ మహిళా సంఘాలు పొదుపుపైనా ఆధార పడాల్సి ఉందన్నారు. శ్రీనిధి పట్టణ సంఘాలకు వచ్చే అవకాశం లేదన్నారు. పొదుపు సొమ్మును ఇతరులకు రుణంగా ఇచ్చి లాభాలు పొందా లన్నారు. ఆయా సంఘాల పరిధిలో చిరు వ్యాపా రాలు, కుటీర పరిశ్రమలు, చేతి వృత్తులతో తయారు చేసిన వస్తువులను తయారు చేసి, విక్ర యించడం ద్వారా అధిక మొత్తాల్లో లాభాలు పొం దాలని సూచించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి డ్వాక్రా సంఘాల పటిష్టానికి, మహిళల ప్రగతికి, రక్షణకు పెద్ద పీట వేశారని చెప్పారు. సిటీ మిషన్ మేనేజర్ నానిబాబు మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలు పంచసూత్రాల్ని పాటించి అభివృద్ధి పథంలో నడవాలన్నారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో డ్వాక్రా మహిళలు, మెప్మా పట్టణ అధికారి అనిల్ పాల్గొన్నారు.


వైభవంగా అయ్యప్ప పడిపూజ



గణపతిహోమం నిర్వహిస్తున్న మాలధారులు

నరసాపురం రూరల్: మండలంలోని సీతారామపు రంనార్త్ గ్రామంలో అయ్యప్పస్వామి దీక్షా మం దిరం ఆధ్వర్యంలో శనివారం పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చినమిల్లి సత్యనారా యణ గురుస్వామి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన అయ్యప్ప మాలధారులు ప్రత్యేక పూజాకార్యక్ర మాలు నిర్వహించారు. తొలుత గంగిపాముల బాబ్జి స్వామి దంపతుల ఆధ్వర్యంలో గణపతి హోమం నిర్వహించారు. అనంతరం 54 కలశాలతో గ్రామోత్సవాన్ని మేళతాళాలు, బాణసం చాకాల్పులతో అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం సుమారు 300 మంది అయ్యప్పలకు బిక్ష పెట్టి, రాత్రి తాటిపాకకు చెందిన కృష్ణ గురు స్వామి నేతృత్వంలో పడిపూజ కార్యక్రమాన్ని నిర్వ హించారు. కార్యక్రమంలో స్వాములు లక్కింశెట్టి కృష్ణ, పులపర్తి సురేష్, ఈలి శ్రీనివాసు, మాదాసు ఏడుకొండలు, దేశినీడి రమేష్, కొమ్ముల శ్రీను, చినమిల్లి దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

వీరవాసరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి షాపులు ఉన్న ప్రతి నాయీ బ్రాహ్మణునికి రూ.10,000 ఆర్థిక సాయం ఇచ్చి నందుకుగాను శ్రీ పద్మాల వెంకమ్మ నాయీబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నవుడూరు జంక్షన్ వద్ద ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వీరవాసరం మండల ప్రెసిడెంట్ తాతపూడి శివ గణేష్, వైస్ ప్రెసిడెంట్ పెదపూడి నాగ శ్రీను, సెక్రెటరీ అయినమిల్లి ఏసుబాబు, కోశాధికారి తాతపూడి తమ్మయ్య, తమ్మరపు త్రిమూర్తులు క్షీరామూరు సత్యనా రాయణ పాల్గొన్నారు.

ముద్ర రుణాల మంజూరులో ఎస్‌బీఐ ముందంజ

నరసాపురం రూరల్: ముద్ర రుణాలు మంజూరు, యూనిట్లు స్థాపనలో భీమవరం రీజియన్ రాష్ట్రం లోనే ప్రథమస్థానంలో నిలిచినట్లు ఎస్‌బీఐ రీజ నల్ మేనేజర్ గురవయ్య తెలిపారు. శనివారం నర సాపురం వచ్చిన సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన రుణాల అందించడంలో తమ పరిధిలో సుమారు 10 వేల మందికి లబ్ధి చేకూర్చామన్నారు. ఈ పథ కంలో ఐదుగురు సభ్యులకు బీమా సౌకర్యం ఉం టుందన్నారు. భీమవరం రీజియన్ పరిధిలో ఎస్ బీఐకు 44 శాఖలు ఉన్నాయని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో డిపాజిట్లు రూపేణా రూ.320 కోట్లు రుణాల నిమిత్తం రూ.680 కోట్లు లక్ష్యంకాగా ఇప్పటి వరకూ రూ.100 కోట్లు డిపాజిట్లు, రూ.430 కోట్లు రుణాలు ఇచ్చామన్నారు. సమావే శంలో నరసాపురం బ్రాంచి మేనేజర్ చినమిల్లి రాము, ఎఫ్ఓ భానుతేజ, డిప్యూటీ మేనేజర్‌లు జి.రామకృష్ణ, దగ్గు విజయకుమార్ తదితరులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన

నరసాపురం రూరల్: మొగల్తూరు గ్రామంలోని పోలిం గ్ కేంద్రాలను నరసాపురం ఆర్డీఓ ఎం.అచ్యుత అం బరీష్ శనివారం పరిశీలించారు. మొగల్తూరు పం చాయతీ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాల్లో బీఎల్ ఓల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటర్లుకు పూర్తి సమాచారం ఇవ్వాలని పేర్లు సవరణ, చేర్పులు, మార్పులు అన్ని దరఖాస్తులు తీసుకోవాలని సూచిం చారు. ఆయన వెంట తహసీల్దార్ అనిత కుమారి, ప్రధానోపాధ్యాయుడు వర్ధమాన్ రవిశంకర్ సర్కార్, బీఎల్ఓ కొల్లు దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మేతల కంపెనీలో కూలీకి ప్రమాదం

కాళ్ల: సీసలి గ్రామంలో ఉన్న మేతల కంపెనీలో జరిగిన ప్రమాదంలో వ్యక్తి కాలుకు గాయమైన సంఘటనపై హాస్పటల్ నుంచి వచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసినట్లు కాళ్ల ఎస్సై వీరభద్రరావు శనివారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఒడిస్సా రాష్ట్రానికి చెందిన గడిక నరేంద్ర సుమారు ఒక సంవత్సరం నుంచి సీసలి గ్రామంలో ఉన్న నక్షత్ర ఫీడ్స్ లిమిటెడ్ కంపెని లో లేబరు పని చేస్తున్నాడు. ఈ నెల 2న కన్వేరు మెషీన్‌లో నరేంద్ర ఎడమ కాలు పడి నలిగి తీవ్ర గాయాలయ్యాయి. నక్షత్ర కంపెనీ యాజమాన్యం ఎలాం టి జాగ్రత్తలు తీసుకోకపోవడం ప్రమాదం జరిగినట్లు హాస్పిటల్‌లో నరేంద్ర స్టేట్మెంట్ ఇచ్చారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

8న విద్యాసంస్థల బంద్

సాక్షి, భీమవరం: విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ ఈ నెల 8న నిర్వహించే కేజీ టు పీజీ విద్యా సంస్థల బంద్ కు జిల్లాలోని విద్యా సంస్థ లన్నీ సహకరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.వాసు టి.అప్పలస్వామి, పీడీఎ స్‌యూ జిల్లా కార్యదర్శి సీహెచ్ నాగరాజు కోరారు. శనివారం భీమవరంలో విద్యాసంస్థల బంద్ పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో సీహెచ్ సుందర్, పి.రామ్ ప్రసాద్, కె.కిరణ్, టి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు అడవి బాపిరాజు స్మారక చిత్రలేఖన పోటీలు

సాక్షి, భీమవరం: స్వాతంత్ర్య సమరయోధుడు, చిత్రకారుడు అడవి బాపిరాజు స్మారక చిత్రలేఖన పోటీలను ఆదివారం భీమవరం పట్టణంలోని చిం తలపాటి బాపిరాజు స్మారక ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు బాలోత్సవ కమిటీ కన్వీనర్ ఇం దుకూరి ప్రసాదరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు కలెక్టర్ పి.ప్ర శాంతి పోటీలను ప్రారంభిస్తారన్నారు. 4 గంటల వరకు చిత్రలేఖన పోటీలు అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, అనంతరం బహుమతి ప్రదానో త్సవం ఉంటుందని ప్రసాదరాజు వివరించారు.

క్యాంపస్ సెలెక్షన్స్‌లో 38 మంది ఎంపిక



డీఎన్నార్ కళాశాలలో క్యాంపస్ సెలక్షన్స్‌లో ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: స్థానిక డీఎన్నార్ ఇంజినీరింగ్ కళా శాలలో శనివారం నవతా ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్స్‌లో 38 మంది ఎం పికయ్యారని కళాశాల అసిస్టెంట్ సెక్రటరీ కొత్తపల్లి శివరామరాజు చెప్పారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను ఆయన కళాశాలలో అభినందిం చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎం .అంజన్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి మార్కులతో డిగ్రీ పట్టాతోపాటు భావవ్యక్తీకరణ నైపుణ్యాలు, ఆధునిక సాఫ్ట్‌వేర్స్‌పై మంచి అవగా హన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్లేస్ మెంట్ డైరెక్టర్ సీహెచ్ రాంకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

భీమవరంలో ఏనుగు సంబరం

సాక్షి, భీమవరం: భీమవరం న్యాయశాఖ నాలుగో తరగతి ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక రెస్ట్‌హౌస్‌రోడ్‌లో వేణుగోపాలస్వామి ఆలయం వద్ద దసరా ఉత్సవాల్లో భాగంగా 101వ బేతాళ పూజ ఏనుగు సంబరాన్ని శనివారం నిర్వ హించారు. కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షుడు డి.పశుపతి, అధ్యక్షుడు బి.గోపీచం ద్, కె.శ్రీనివాస్, కేఎస్‌వీ సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భర్త వేధింపులపై ఫిర్యాదు

సాక్షి, భీమవరం: భర్త వేధిస్తున్నాడంటూ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టుటౌన్ ఏఎస్సై మోహనరావు శని వారం చెప్పారు. పట్టణంలోని బలుసుమూడికి చెం దిన కొల్లాబత్తుల రాజేష్, నవీనను ఐదేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. వారికి ఒక పాప ఉంది. అయితే రాజేష్ ఇటీవల శారీరకంగా వేధించ డంతో నవీన పోలీసులను ఆశ్రయించింది.

పేకాడుతున్న ముగ్గురి అరెస్ట్

కాళ్ల: మండలంలోని బొండాడపేట గ్రామంలో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి నట్లు కాళ్ల పోలీసులు శనివారం తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు సిబ్బందితో కలిసిదాడిచేసి వారి వద్ద నుంచి రూ 4230 నగదు స్వాధీనం చేసు కున్నారు. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసినట్లు కాళ్ల ఎస్సై వీరభద్రరావు తెలిపారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

భీమవరం అర్బన్: భీమవరం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చికిత్స పొందుతూ మహిళ మృ తి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఈ నెల 2న నాగేంద్ర పురం గ్రామంలో తిరుమాని ఉదయ భాస్కరరావు తన పెన్షన్ సొమ్మును ఇంట్లో ఎక్కడో పెట్టి భార్య జయలక్ష్మి (48) తీసిందని అనుమానంతో ఆమెపై దాడి చేసి గాయపరిచాడు. గాయపడ్డ జయలక్ష్మిని భీమవరం ప్రభుత్వాసుపత్రికి తరలించగా మెరు గైన వైద్యం కోసం గుంటూరులోని ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. శనివారం చికిత్స పొం దుతూ జయలక్ష్మి మృతి చెందింది. కుమారుడు తిరుమాని రాజు ఫిర్యాదు మేరకు ఎస్సై బి. మోహ న్‌రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.